“ఎవరైతే ఉత్తమ రీతిలో ఉదూ చేస్తాడో అతని పాపాలు అతని శరీరం నుండి బయటకు వెళ్ళిపోతాయి, చివరికి అతని గోళ్ళ క్రింద నుండి కూడా బయటకు వెళ్ళిపోతాయి.”

ఉథ్మాన్ బిన్ అఫ్ఫాన్ రజియల్లాహు అన్హు ఉల్లేఖనం : “రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం ఇలా పలికినారు: “ఎవరైతే ఉత్తమ రీతిలో ఉదూ చేస్తాడో అతని పాపాలు అతని శరీరం నుండి బయటకు వెళ్ళిపోతాయి, చివరికి అతని గోళ్ళ క్రింద నుండి కూడా బయటకు వెళ్ళిపోతాయి.”
[ప్రామాణికమైన హదీథు] [ముస్లిం నమోదు చేసినారు:]

ఈ హదీసులో ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం ఇలా తెలియజేస్తున్నారు: ఎవరైతే సున్నత్ విధానాన్ని అనుసరించి, ఉదూ చేయునపుడు ఆచరించవలసిన అన్ని విషయాలను ఆచరిస్తూ, పరిపూర్ణంగా ఉదూ చేస్తాడో, అటువంటి ఉదూ అతని వల్ల జరిగిన చెడు పనులు,మరియు పాపములకు పరిహారంగా మారుతుంది – చివరికి అతని కాలి మరియు చేతుల వేళ్ళ క్రిందనుంచి అవి అతడి నుంచి దూరమవుతాయి.

http://www.sunnah.global/hadeeth/te/show/6263